# చైతన్య స్రవంతి

"—నన్ను ఇంటర్వ్యూ చేసేటందుకు వీ వెవడవంటాను? వాడు-ఆదొర-దొరలుట-నలుగురుంటారట దుష్టచతుష్టయం చతురస్రమం గాళ్ళు- నే మనిషినంటే నే మనిషిని, కోతినంటే కోతినీనా! వారు వేసే ప్రశ్నలకి. వాళ్ళతో శ్మశాన దహనము - అబ్బా, నాలిక మడతపడింది - వాళ్ళకో సమాధానం తెలిపేడిస్తేగా !

'నీపేరు' ? దరఖాస్తులో తగులడిందిగా 'ఇందులో ఎందుకు చేరతావు? ఎందుకేమిటి వాళ్ళంతా ఎందుకు చేరారు ? చేరు- చెరచెరా- చెరుపు- చెర్రు మంటుంది. ఇదంతా చెర, జైలు, బందిఖానా, ఈసంసారం సంఘంలో ఒక చెరసాల- ఈసంఘం దేశంలో ఒక జైలుగది. ఈ దేశం ప్రపంచములో ఒక మారుమూలచీకటిగది. ఈ ప్రపంచం విశ్వంలో అబ్బే! గోలీకాయంతండి,-సూర్యుడుగోలీకాయంతయితే, భూగోళంఇసుక రేణువులో వెయ్యో వంతు. ఈ విశ్వాలాంటివి మరెన్నో 1 పలోమార్లో వున్న భూతద్దానికి అగపడవట. ఎన్నెన్నో గోళాలు, విశ్వాలూ, అనంత శూన్యంలో మా తమ్ముడు ఊదిన రబ్బరు బుడగలాగ పెరిగిపోతున్నాయి. దీన్ని ఊదిన వాడెవడు ? 2 ఎప్పుడో బ్రహ్మగాడి అంకెళ్ళు పడతాయి.

టి. బి. క్రిములు చేరి వాడిలంగులు పడతాయి. రబ్బరు బుడగ తప్పుమంటుంది.

1. నేటిఖగోళ శాస్త్రజ్ఞుల నిర్వచనాలు. పలోమార్ నిర్మాణమైన పెద్దదూర దర్శినిద్వారా దూరంగావున్న ఎన్నోగోళాలను చూడగలుగుతున్నారు.

2. ఖగోళ శాస్త్రజ్ఞుడు స్పెన్సర్ జోన్స్ వేసిన ప్రశ్న.

3 వాడడుగుతాడు-ఎర్రకొండమీదముప్ఫైరెండు గుర్రాలున్నాయి. టప్పుమంటే కలదిపోతై. ఏమిటో చెప్పు! 4 పళ్లురా, పళ్లు. వాడి పెళ్ళాం గరిటెతో కొట్టగా ఊడకుండా మిగిలిన ముప్ఫయిరెండు పళ్లూ – ఆ – ఇప్పుడు తెలిసిందా ? నే నెందుకు చేరతానో ఈ చెరలో ? పావ్‌లావ్ కుక్క 5 లాగా పొట్టకూటికి గుండ్రని ఎముకని చూపిస్తే వాడిచెయ్యి నాకుతా, వాడిపెళ్లాం కాళ్ళు పడతా, ఛీ ఛీ. ఫ్రాయిడ్ 6 తాతయ్య నూరిపోశాడురా. వాడిపెళ్లాం గొడవనా కెందుకు ! వాడికాళ్ళే పడతా- ఫేజరు

3. జేమ్సుజేన్స్. "సూర్యుడు వేడిని గోల్పోయి,సన్నగిలి కావ్వొత్తిలా గైపోతాడు. ఇది జరక్కముందే మన భూగోళం మీద ప్రాణులన్నీ నశింపవుతాయి. ఇదంతా కొన్ని కోట్ల సంవత్సరాల మాట." ఈ సిద్ధాంతాన్ని కొందరు ఖగోళశాస్త్రజ్ఞులు అంగీకరించరు.

4. చిక్కుప్రశ్న.

5. పావ్‌లావ్ - రష్యన్ మానసిక శాస్త్రజ్ఞుడు. కుక్కలపై పరిశోధనలు చేశాడు.పాలు కుక్క ముందు పెట్టి తుపాకీ మోగిస్తాడు. ఆ తుపాకీ మోతని పాలు త్రాగడంతో ముడెట్టి,పాలు లేకపోయినా,

తుపాకి మ్రోగగానే, కుక్కలో జఠర రసం ద్రవిస్తుంది. మనిషి ఆలోచనలు చర్యలు బాహ్యజగత్తులోని 'ప్రేరణలకు' సమాధానంగా భావించాలిగాని, వాటిని అతిక్రమించే వ్యక్తిగతమైన కార్య శూరత్వం, ఆత్మబలం లేవంటాడు డాక్టర్ వాట్సన్. ఈ సిద్ధాంతాన్ని 'బిహేవియరిజమ్' అంటారు. ఆత్మకి. మనస్సుకి, తత్వజ్ఞులు ఆపాదించిన గౌరవాన్ని కూలద్రోస్తుందీ సిద్ధాంతం. దీన్ని యీనాడు అంగీకరించడంలేదు.

6. ఫ్రాయిడ్ – మానసిక శాస్త్రపరిశోధకుడు సెక్సుకి ఆకలికీ సంబంధం, ఆ సంబంధాన్నుండి జనించే 'నటన' బాల్యంలో స్థిరపడి పోతాయనడానికి ఉదాహరణలు చూపుతాడు.

7 (Frazer) 'బంగారు బొమ్మ'లో వెనక ఈజిప్టు రాణి వెన్ను నాకే టందుకు ఇద్దరు జీతగాళ్ళు వుండేవారని వ్రాశాడు. 8 ఇది చదివి నాలిక కొరుక్కున్నారు. అయిదువేల కాపీలు 9 అమ్ముడయ్యాయి. ఈ దేశంలో ? దినవారం 10 పత్రిక – లేకపోతేను- దిన, వారం మాసికం సంవత్సరీకం పత్రిక ఒక్క కాగితాన్ని ఐదు వేలమంది ముక్కలు క్రింద కొరుక్కు తింటారు. పదివేల మంది పెళ్లాలు–అంటే జుంగు 11 (Jung) గాడు చెప్పినట్లు ప్రతి మగాడికి ఒక పెళ్ళాం ఒక ప్రియురాలు- మొత్తం ఎంతమంది ? పదివేలమంది, దానితో పొయ్యి రాజేస్తారు. 12 అందుకని, గుండ్రని. ఎముక నిస్తే ఆ పని చేస్తా. ఎక్స్‌ప్రెస్, ! ఎక్స్‌ప్రెస్ ! హిందూ, హిందూ

7. ఫ్రేజర్ – ప్రాచీన మానవుడి మనస్తత్వం, ఆచారాలు, మూఢ నమ్మకాలు శోధించి, నాగరీకుల ప్రవర్తనకి కారణాలు వాటిమీద ఎంతవరకూ ఆధారపడ్డాయో 'గోల్డెన్ బౌ' (బంగారుకొమ్మ) అనే గ్రంథంలో చర్చించాడు. కొమ్మ బొమ్మైంది.

9. ఈ కథ "హేవ్‌లాక్ ఎల్లిస్" సెక్సు గ్రంథాలలోనిది. ఈనాడు సెనిమాలలో శృంగార ఘట్టాలవల్ల కలిగే జుగుప్సకి మారుగా, వెనక రాజులు, రాణీలు యీ విధంగా కామోద్రేకాన్ని పొందే వారుట.

10. కాఫీలు — మనస్సు కాఫీమీదికి వెడుతోంది కాబోలు - ఎదురు గుండా హోటల్ని చూడగానే.

11. దినపత్రిక, వారపత్రిక—ధ్వనుల మేళవింపు.

సంవత్సరీకం పత్రిక - సంవత్సరాది సంచిక.

దక్కన్ క్రానికల్ దక్షిణాధికార బంకల్ 13 బస్సు రాదే. టైము ఎంతండి ? మిమ్మల్నే ! సమాధానం చెప్పరేం ! ఆగిపోయిందా ? బొమ్మ గడియారమా ! మామగారు ఛేతి గడియారం ఇస్తానని ఐదు నెలలనుంచి ఊరంతా యాగి చేస్తు న్నారు అత్తగారు. తైతక్కలైతె తధనదొం తత్తతత్త దొం14 అదొద్దు—నంజన్‌గూడుపళ్లపొడివారణాసాత్కుడిఆరంజీపత్తరా టూత్‌కూడి షికాయిపొడి, అరవైనాలుగు నయాపైసాలు- 15 చెప్పు. లెక్క— అణాలలో చెప్పు. అదుగో బస్సుడబుల్‌డెక్క మొగుడు పెళ్లాం, రాత్రి పగలు— పట్నం పల్లె—రాగద్వేషాలు టైము లేదు—పుటల్లిందం 16 అత్తగారిదొద్దు గోడ గడియారం గోడకు తగల్చండి. ఇప్పుడు ఉద్యోగంలో 'దూరంగా నించో'

12. యూంగ్ - మానసిక శాస్త్ర తత్వజ్ఞుడు. భార్యవుండగా, ప్రతిపురుషుడూ మరోస్త్రీని లోలోన ఆరాధిస్తూంటాడని.

13. దానితో - పత్రికతో.

14. రాచపుండు — క్రానికలో శబ్దభ్రమ-కోసం వాడినది.

15. అల్లుడికి రిస్టువాచీవొద్దు, గోడ గడియారం యిమ్మంటుంది అత్త

17 క్లార్కు గేబుల్ మిర్నాలాయ్ మ్యాట్నీకెళ్లాలి, లోపల
సిగరెట్లు త్రాగనివ్వరు. మిర్నాలాయి ముక్కు పక్షుల జొంప
మున్ ముక్కుల చోకారమల్లా వుంటుంది ఎక్కడదిది మొల్ల
రామాయణం - గొల్ల కలాపం-చల్లనమ్మబో ఏ వేళ.
ఇల్లలికే అప్పమ్మ 18 దాని బుజాలకి నొక్కి వాడి
పెదవుల బూజును తుడుచుకొంటాడు ఎంత ధన్యుండో కో-
19 ఖూనీ చెయ్యమంటే సిద్ధం అదిస్తే - 20 ఖూనీ వివరాలు
వచ్చేవారం చదవండి, సం॥ 21 షేర్లక్ హోమ్స్ అగతా
క్రిస్టీని పెళ్ళిచేసుకొన్నాడు 22 అట్లీకి, రస్సెల్‌కి క్రిస్టీ కలలే
అటగా! 23 నో, నో, - 'అగతా' మనిషి_24 ఎముకలకుప్ప

---

గారు – నలుగురూ చూస్తారు; భర్త అంగీకరించకపోతే కోపం, 'రెం' య్యిమని, చేతులు, మెడ తిప్పుకుంటూ మీదికి వెళ్ళిన దృశ్యం ఊహించుగుంటే భరతనాట్యం భంగిమాలు స్మరణ కొచ్చాయి కాబోలు.

15. 'పైసేలు' అనుండాలి బహువచనం గనక.

16 పుట్రణం=పుట్టుక, మరణం. ద్వందాలు, పైములేక వొకమాటగా కలిపేశాడు.

17. దూరంగానుంచో – వొక ఇంగ్లీషు టాకీ చిత్రం పేరు. అందులో ప్రధాన నటులు. క్లార్కుగేబుల్, మిర్నాలాయ్ - వాల్ పోస్టర్ చూశాడన్నమాట.

18. అర్థంలేదు - ఏ స్త్రీ అయినా పరవాలేదు కాబోలు

19. ఆమెతో నటించిన నాయకుడనా?

20. అది=ఉద్యోగం.

21. సీరియల్ నవల, సంపాదకుడు చెప్పినది.

పదునైన మాంసపు ముద్ద - సంధ్యారాగంబువోలె నయాగరావోలె మిల మిల ప్రవహించే రక్తాశయం. ఆమె యవ్వనంలో మృతు వంటే తెలియని మనోహర మధురమూర్తి-షెర్లాక్ మరి!25 క్యావాట్ సన్!26 షేర్లాక్ అచ్చుమనిషి.'ప్రింటర్స్ డెవిల్'-దేర్ ఫోర్ కాబట్టి, అది 27 ఇస్తే మతంవదులు కుంటా - అసలు నాకు మతం ఎక్కడేడిసింది!ఏమిటి మతం! దరఖాస్తులో జతచేసి పంపిన జందెం 28 "ప్రాచీనమానవుడు చీకటికి, భూకంపానికి, తుపానుకి, పసిపాప జననానికి, వృద్ధుడి మరణానికి హడలి, బెదరి, హడిడి, బెలిరి;29 పారిపోయిరాయి వెనకా, చెట్టుమీాదా దాక్కున్నాడు. సూర్యుడికి నమస్కరించాడు. అవే దేముళ్ళు; అవే విగ్రహాలు- వాడి మనమలు మునిమనుమలు వాటి వెనకే దాక్కుంటే వాళ్ళందరూ చూపే భయానికి 'మతం' అని పేరు" ఎక్కడిదిది! విలియమ్ జేమ్సు 30 దీనికేం చెబుతాడో రాధాకృష్ణన్ 31 ఉత్తరం

---

22 అగాతా క్రిస్టీ – అపరాధ పరిశోధక నవలా రచయిత్రి.

23 అట్లీ – మాజీ బ్రిటిష్‌ప్రధాని, బెర్ట్రండ్ రసెల్ సుప్రసిద్ధ ఆంగ్ల తత్వ శాస్త్రజ్ఞుడు, సారస్వతానికి నోబెల్ బహుమతి పొందిన రచయిత. వీరిరువురూ, కాలక్షేపానికి, క్రిస్టీ నవలలు ఎక్కువగా చదువుతారుట.

24 అగాతా క్రిస్టీ చిన్నప్పుడు ఎట్లా వుండేదో వూహించుగుంటూ-

25 కోనన్ డాయిల్ రచించిన అపరాధ పరిశోధక నవలలో డిటెక్టివ్ షెర్లాక్ హోమ్స్.

26 అతని మిత్రుడు డాక్టర్ వాట్సన్.

27. ఉద్యోగం.

వ్రాసి కనుక్కోవాలి కండక్టరు చోటు లేదని చెయ్యి ఊపుతున్నాడు. మంచి గంధపు చెట్టు మ్రానుని పట్టుకొని వేళ్లాడుతున్న పాములలా బస్సు కడ్డీలు పట్టుకుని వ్రేళ్లాడుతున్నారు. లాయర్లు, ప్రొప్రయిటర్లు, నిరుద్యోగులు, స్కూలు పోష్టర్లు, [32]రోడ్డు డస్టర్లు, శాస్త్రిలవారి విస్తళ్లు [33]అలీశాస్త్రి మిడ్జో జోజో నా ముద్దుల పాప పిస్తోళ్లు [34]టిక్కెట్లువూరికే పోకుండా స్త్రీ వెంటపడే కళాశాల సౌందర్యపిపాసులు- కాళిదాసు మెచ్చుకుంటాడు- మంచి గంధం పరిమళం మాత్రం లేదు - కరీంబీడీ శాసనలో మిళితమై ధారకింద కారి, భూగోళం వెయ్యి సంవత్సరాల క్రితం ఎట్లా వుండేదీ-[35] కండక్టరు

---

28 ఒక బ్రాహ్మణ నిరుద్యోగి, తను బ్రాహ్మణీకం వొదులుకొన్నానని చెప్తూ, ఉద్యోగానికి దరఖాస్తుతోపాటు జందెంకూడా పంపాడని యస్. వి. వి. అనే తమిళ హాస్య రచయిత ఆంగ్ల వ్యాసంలో వ్రాశాడు.

29 అర్థంలేని ధ్వనుల ఫిరాయింపు.

30 అమెరికాదేశపు తత్వజ్ఞుడు.—'వివిధ మతానుభూతులు' ప్రసిద్ధ గ్రంథం.

31 ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి అతీతమైన మూలకారకుణ్ణి ఆధ్యాత్మికంగా సాక్షాత్కారం చేసుకోవాలి కాని, తార్కికంగా అన్వేషించడం అజ్ఞానమని డాక్టర్ రాధాకృష్ణన్ నిర్వచనాలు.

32 స్కూలు మాస్టర్లు అనుండాలి. ఆ సమయంలో ఏదో గోడమీద పోస్టర్ చూశాడు కాబోలు.

33 శాస్త్రిలుగారంటే, విస్తళ్ళు జ్ఞప్తికి వొచ్చినట్లున్నాయి.

34 ఇండోనేషియా ప్రధాని. 'కొరియా' తగాదాలు స్మరణకిరాగానే యుద్ధం, పిస్తోళ్ళు-మధ్యలో జోలపాట.

కోటుని డాగుపరిచిన చెమట చుక్కల ధార పరంపరలు. ఇది మా నాగరికత, కాళిదాసు కేం తెలుసు! "ఇది అన్యాయం. నువ్వు నా కాలంలో అధమ విషయాలను నా మేఘ సందేశంతో పోల్చి నువ్వు అన్యాయం చేసుకుంటున్నావు". నో నో కాళిదాసు.

స్టూడియోలో సుప్రసిద్ధ, అల్లారుముద్దు, మిస్ ఈస్టు, మిస్ వెస్టు, ఈస్టు వెస్టు, ఇంటర్నేషనల్ తెర తార- ఫిలిం స్టార్ భుజాల క్రింద గానుకి పడే డాగులూ అంతే- సేమ్. వాడి షేమ్ ఇన్ని సౌందర్య నిర్మాణ కర్మాగారాలు. పారిస్‌లో షాంప్ ఎలిసీస్,35 మాంట్ పర్నాసి,37 కోకే,38 యార్డ్లీ - నెయ్యి ఇడ్లీలో 39 ఎక్స్ట్రా - మాక్స్ ఫాక్టరీ 40మార్క్స్ థీరీ ఆఫ్‌లావు సర్ప్లసు వాల్యూ- 41 యిన్నీ కలిసి చెమటని అరికట్టలేవే!" స్త్రీ పురుషుల చెమటకి, చక్కదనం, సువాసన, మందం- ఘనసాంద్రత - పాటుపోట్లు, ఫ్రీక్వెన్సీ, సమం

---

35 కొన్ని వేల సంవత్సరాల క్రిందట భూగోళం మాప్ వేరుగా వుండేది.

36 పారిస్‌లో విహారస్థలం.

37 పారిస్‌లో.

38 సుగంధద్రవ్యాలు సౌందర్య పరికరాలు తయారుచేసే కంపెని.

39 కొన్ని హోటళ్ళలో.

40 మాక్స్‌ఫాక్టరీ - మేకప్ సామాన్ల తయారీసంస్థ.

41 కారల్‌మార్క్స్. శరీరంలో అధికంగా కొవ్వుపెరిగి లావెక్కితే తగ్గించే మందులున్నాయి. వొస్తువు తయారీకైన ఖర్చుకుమించిన విలువ కొనుగోలుతో పెరుగుతూంటుందని వొక ఆర్థికసూత్రం.

-అన్ని కాలాలలోను, అన్నిస్థలాలలోనూ-జె.బి యస్ హాల్డేన్ 42 అంటాడు.

"అట్లాగయితే నా దుష్యంతుడూ అంతే" కాళిదాసు మెచ్చుకోడు.

జోళ్ళ రిపేర్స్. వాడు నా కాళ్ళకేసే చూస్తాడు. వాడి బ్రతుకంతా అంతే. పాదాల శిల్పి. కాళ్ళకేసి చూసి చూసి వాడి మెడ బిగిసి మరి పైకి లేవదు - పెటనస్ 43 "అబ్బే- వృత్తికి సంబంధించిన జబ్బు డాక్టర్ దినకర్. మొహం పైకెత్తు- నాలికకింద థర్మామీటర్ పెట్టాలి. అబ్బే లేవదు. అంతే [మీ జోళ్ళకి పాలిష్ వేస్తా] ముత్యంలా మెరుస్తుంది. "నీకు జబ్బురా, మందివ్వనా" (ముందు తాళ్ళు విప్పనివ్వండి) వాడి బతుకంతే డెమాక్రసీట - జోళ్ళ పని వాడి దుకాణం రోడ్డు లెవెల్ కంటె కిందుగా వుండాలి, అప్పుడు రోడ్డుమీద వెళ్ళేవాళ్ల కాళ్లు ఎత్తుగా కనిపిస్తాయి. అప్పుడు వాడి తలపైకి నిలబడుతుంది- రష్యన్ మన స్తత్వ వేత్త, జకావ్ సిపిల్ పాలిష్‌స్కీ- 44 ముగ్గురు లాయర్లు మాత్రి మూర్తి 45 చోటు లేక కడ్డీ వదిలి రోడ్డుమీద పడ్డారు. రోడ్ డామేజ్- డిపమేషన్ సెక్షన్ కోల్ టార్ సిమెంట్- ఏనుగు వీపుమీద పడిన పుండుమీద వాలిన ఈగల మాదిరి- ఏనుగు కాదు- వొంటె-మధుర వాణి లొటిపిట, 46 చెటపట, భమిడిపాటి కచట తప- అండమానుసలో నీటికుండని అంటి పెట్టుకుని వున్న ఖైదీల ఎండిన పెదవుల మాదిరి- హాయ్ హాయ్! ఎలెక్షన్సలో నాకు మెజారిటీ వోటు తప్పదు.

అదిగో బస్ - వుడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్‌ని [47] మోసుగొస్తోంది. వెనకాల కాన్వెంట్ గరల్స్ బస్సు. వాళ్ళ జడలు మంచి గంధపుచెట్టు మ్రానుకి వేళ్లాడే త్రాచుపాముపిల్లలు- [45]"నాచుట్టు పూర్ణచంద్రప్రభావీచికలు విరిసినవి క్షీరసాగర తరంగములట్లు" 4 "అలసముగ సాగు జ్యోత్స్నాభిసారికల పయ్యెద తుదలు కన్పించె నదులేమొ యన్పించె"

యవ్వనంలో బంధించబడ్డ ఆకన్యలని నాగరికత బస్సులో బంధించి కాన్వెంట్ అనే జైలుకి మోసుకు పోతోంది. కుటికుగా. పెట్రోల్, గాసొలైన్, ఇక్ ప్లస్, షెల్ టాక్స్. [50] త్రికోణ ప్రేమతత్వజ్ఞులు ఎలక్ట్రాన్, న్యూట్రాన్, వీడబ్బ సైక్లోట్రాన్-ఇవన్నీ ఆయవ్వనాన్ని కదుపుతున్నాయి. చైన్ రియాక్షన్ - [51]కార్బన్ - హైడ్రోజన్ - వొక్కడికి చోటుందా! ఉందా! రైట్. ఎక్కుదాం. ఎక్కుతున్నాను. ఎక్కాను. అమ్మయ్య, జాకోబ్స్ లాడర్, [52]నిచ్చెన స్వర్గానికి మెట్లు, రంభకుచద్వయశిఖరం -నిలబడి కడ్డీపట్టుగుంటూ వొదలకూడదు. వొదిలితే, పడి మోకాలు చిప్పవూడొస్తుంది

---

42 జీవశాస్త్ర పరిశోధకుడు.

43 అదొక ప్రమాదకరమైన వ్యాధి.

44 అల్లాంటి వ్యక్తి లేదు. జోళ్ళపనివాడి జబ్బుకి మందు సూచించింది లెనిన్ అని లైపెంకో వ్రాసినట్లు ఎక్కడచదివాడో జ్ఞాపకం రాక, పేళ్ళని కలగాపులగం చేశాడా?

45 ఎలిఫెంటా గుహలో త్రిమూర్తి విగ్రహం.

46 కన్యాశుల్కంలో, మధురవాణి ఉత్తరం చదవడం - నవ్వడం, దృశ్యం జ్ఞాపకానికొచ్చి.

అల్లా వుండేటందుకే ఆ మోకాలు చిప్ప అమర్చబడింది. 53 పనిమనిషి మోకాలు - అనేజబ్బు-నాగరికత మాట్లాడు తోంది. అరవం, తురకం, నరకం - 54 గుజరాతి లజపతి రాయి, మహారాష్ట్రి వ్యవస్థీకరణ, కన్నడ కావ్యసమయపు ఆవేదన. తెనుగు నుడికారం పిలక-అమెరికా ముక్కధ్వని, ఆడమళయాళం కేరళసబ్బు - నాగరికతకి వాక్శుద్ధి లేదు. భాషా విచ్ఛిన్న సంకర సమీకరణ సంకలనం - నా నెత్తి.

వాక్య సమాసం సరిగ్గా రాని చిన్నయ్యసూరి పుట్టి చచ్చినందుకు తార్కాణ నాభాషా పరిజ్ఞానం, 5 పిడుగు రామమూర్తికి మారుమోగిన నానోట కుంటిధ్వని-సూక్తులు మేష్టర్ పాగా పాతది - పాగా తీయవయ్యా, - దానికిందకి నమస్తే ఎమ్ ఎల్ ఎ జీ - టోపీ తియ్యండి దానికిందకి హాల్లో హెడ్ క్లార్క్ - హాట్ తియ్యి, దానికింద, సిమెంట్ కాంక్రీట్ చప్టా-

గుండ్రని ఎముక కోసం ఆ కాసిని తెల్ల వెండ్రుకల్ని మొక్కుకున్నారా మీరలు! జేబులో తాంబూలం, పుగాకు జర్దా, లాల్చీవ్యక్తి కంప్యూనిస్టు - 'అన్ని దేశాలలోని

---

47 ఇంగ్లీషు మందు ఎడ్వర్టైజ్‌మెంట్ పోస్టర్.

48 & 49 సి నారాయణరెడ్డి. 'స్వప్నభంగం' కావ్యంలోనిది.

50 ఆధునిక భౌతికశాస్త్రంలో, విభజింపబడిన సూక్ష్మ పదార్థాల పేర్లు.

51 ఎటామిక్ సిద్ధాంతంలోనిది.

52 క్రైస్తవ పురాణగాథలో "జాకబ్" నిచ్చెన.

53 వ్యాధి పేరు.

పనివాళ్లు, మజుమార్లు ఏకంకండి 56 కారల్ హోక్స్ - 57 పోచ్ - తుమ్ములు. సిగరెట్టు కాల్చడానికి వీల్లేదు. ఎంచేత? బస్సు తగులడుతుంది. పాపం పారేశాడు. అణా సిగరెట్ - చార్మినారైతే, అణాలో పదోవొంతు-బస్సు తగులడితే భూస్వాముల ప్రపంచంలో కొంత ధనం నశింపు-మంచిదే.

టికెట్ - టికెట్ - పిక్‌పాకెట్ - ఛేంజ్? న్యాసా-నయా పైసా మళ్ళా అడిగింది బన్. యంగో - బోస్‌రోడ్ దిగండి గెటవుట్-నేనెక్కడ దిగాలో చెప్పు. స్టాన్లీ గరల్సు గల్లి - 58 కె కె. ఇంగువ వాడ డి 59 సముద్రగుప్తుడు వాడేవాడు. టంగ్, టంగ్ - కిర్ కిర్ - విజిల్. చెవుల డప్పులు బద్ద లవుతాయి. అశోకుడి వక్కపొడి వాడండి - బౌద్ధ సన్యాసులుగా అవుతారు ప్రక్కన అరవసోదరుడు సుగమసంగీతం ప్రారంభించాడు. నగుమోముగను లేవి? - చెంబెయ్యంగుడి టప్పమ్మాళ్ 60 ఉస్తాద్ అల్లావుద్దీన్ రుక్మిణీ దయశంకర్ మొహాలు, సన్నవి, పొట్టివి-ఆధునిక శిల్పకళా మొహాలు - ముక్కుకింద గాయిత్రి- అటూయిటూ రెండు గోతులు-అన్నీ

---

54. మాటలు, ధ్వనులు, కలగాపులగం.

55 గిడుగు రామమూర్తి.

56 కారల్ మార్క్సు ప్రచారంలోకి తెచ్చిన నినాదం. 'అన్ని దేశాల లోని పనివాండ్రు, ఏకంకండి.'

57 హోక్స్=బూటకం. మార్క్సువాదం—భౌతిక శక్తులు చరిత్రకి వెన్నెముక – అన్నదాన్ని చరిత్రకారులు. వీరిలో ముఖ్యులు స్పెంగ్లర్, టాయిన్ బీ.

తంతలు, గోతులు, మధ్యమాలం—బ్రహ్మచేస్తున్నప్పుడు, బేసిక్ వాల్యూన్ ఇవే-స్థూలమైనఆకృతి, అస్తిపంజరం, ఎబ్‌స్ట్రాక్ట్ ఆర్టు 61 అయోమయానికి అతీతమైన చిత్రలేఖనం. పమిట జారితే కనబడేదిఒకటే రెండోది కనబడదు.62 ఆబొమ్మలో రెండోది లేదు. గవర్నర్ గోల్డుమెడల్ అందుకుంది అంటే రెండోది కాదులెండి. 63పాల్ క్లీ, మాక్స ఎర్నెస్ట్, పాబ్లో బాబో పీకి పిసుకో — చాగల్లు - ఛఛ - మార్క చాగాల్ - జైమినీ భారతం రోయ్! 64 గగుర్పాటుకి రోమాలు లేచి నుంచుంటాయి. బాల్డుహెడ్ అయితేనో! రోమ్‌లో వొక చిత్రకారుణ్ని వొకాయన అడిగాడట "నీ బొమ్మలు యింత అందంగా వుంటాయి - నీ సంతానం అంత వికృతంగా వుంటారేం!'

"సంతానం చీకట్లో సృష్టి - బొమ్మలు వెలుగులో" వింతవింత ధ్వనులు - దుస్తులు, రేయాన్, నైలాన్,

---

58 నీళ్ళతో నిండిన స్థలం.

59 ఇంగువ ఎడ్వర్ టైజ్‌మెంట్.

60 చెంబెయ్ వైద్యనాథభాగవతార్. శమ్మంగుడి శ్రీనివాసయ్యర్, శ్రీమతి పట్టమ్మ, అల్లావుద్దీన్‌ఖాన్, శ్రీమతి రుక్మిణి అరుండేల్, ఉదయశంకర్ — గాయకులు, వర్తకులు, పేళ్ళ కుదింపు.

61 ప్రకృతికి అతీతమైన ఆధునిక కళ — శిల్పాలు, చిత్రపటాలు—వాటి వర్ణన. ప్రకృతిలోను ప్రధానమైన ఆకృతిని తెలుసుకుని చిత్రించాలి అని ఆదర్శం—గణిత శాస్త్రంలోని సున్నాలు, కోణాలు, చదరాలు. అన్ని వొస్తువులనూ యీ స్వరూపాలతో ముడి పెట్టొచ్చు.

62 ప్రక్కకి తిరిగినప్పుడు కనబడేది వొకటే.

ఐ బుషీలినెన్? 65 సిల్కు-ట్రాన్ - 66 హాండుబూమ్-67 షిఫాన్ - జార్జి సిక్స్ తెట్టి, 68 వెల్‌వెట్ విఐయన్ లైబ్యాటి -69 ఖద్దరు వస్త్రధారీ మురారీ, మోకాలు దాటగలడా! 70 అది గడియారాల బుష్ షర్టు - 71 అజ్‌టెక్

నాగరికత చిహ్నాలు పాములు—ఆ పాముల బుష్‌కోతి. వాడి తెల్లగెడ్డం దశరథుడు - వీడి జుట్టు, వాల్మీకి జడ—లాలాజీ లాండ్రీ నుంచి వచ్చిన ఆలా కాలేజి విద్యార్థి హైలామ్యాం చూడండి. మరి వీడో-వీడి చేతిలో బాగ్ - ఎంతలావో – బాగ్ కాదు, ఎంత లావంటే - వాడినీడ

---

63 గోల్డ్ మెడల్ ఆ కనబడని రెండోదానికి కాదు, చిత్రానికి_అని.
64 ఆధునిక చిత్రకారులు. పాల్ క్లిమాక్స్ ఎర్నెస్ట్, పాబ్లోపికాసో (బాబో ఎందుకంటే. యీయన రోజ్ పిరిడ్‌లో ఎక్కువగా ఎరుపురంగులు వాడాడు)
పీకి పిసుకో_భీభత్సం - వాస్తువు.వాగల్లు_చాగాల్ (చిత్ర కారుడు) జెమినీరాయ్. చిత్రకారుడు
65 ఐర్లండ్ దేశంలో తయారైనబట్ట.
66 సిల్కు+సైక్లో స్టాయిన్.
67 హేండ్‌లూమ్.
68 జార్జెట్.
69 వెల్వెట్
ఫిలియంలే_ఫిలింతార
70 మీరజాలగలడా సత్యాపతి_పాటవరస
71 అజ్‌టెక్ - వారి ప్రాచీన నాగరికత, కోతులు, పాములూ పిట్టలు, శిథిలాల చిహ్నాలు—కొన్ని బుష్‌కోట్లపై యీ రకం చిత్రాలుంటాయి.

ఆ లావాకాలేజి పిల్లాడిమీద పడిందంటె ఆ పిల్లాడు క్షణంలో చస్తాడు - ఆబాగ్‌లో వోట్లు-నోట్లు-ఎన్నో! 72 నగరాజ ధరలు నేడూ - ఇన్‌ఫ్లేషన్ స్పైరల్ - 73వంకరలు తిరిగే మెస్లు-ముసిరి - 74 పిలకూడుతుందిరా - మళ్లా నిలిచింది. పుట్టడం కదలడం,విజృంభించటం, చిక్కటం, చీలటం, విధ్వంసం కావడం - అది నాగరికత చరిత్ర అంటాడు స్పెంగ్లర్ 75 మళ్ళావిజిల్ - మళ్ళా కదులుతుంది. బాబోయ్ - అంత లావే, ఆవాళ్ళు అంతలావుగా ఎలా వుంటారండి - మళ్లా ఎప్పటి కప్పుడు, కండ, మాంసం, రక్తం పిల్లలకి పంచిపెట్టే సింతర్వాత యింకా అంత మిగిలితే పిల్లలే లేకపోతే యింకా ఎంత లావుగా వుండునో - ఫెదర్‌వైట్ ఛాంపియూ నన్ -76 నా కొక అపూర్వమైన వైజ్ఞానికానుభవం లభ్యం కాలేదు. నాకంటె తెలివయిన వారికి, చరిత్ర కథలో ఒకలయ క్రమం, పద్ధతి, ఆకృతి, కనుపించాయి. శాసించబడిన ఈ నాదం, నాకు వినబడలేదు కెరటాన్ని మరో కెరటం తరుము కొచ్చినట్లుగా వొక అవాంతరం మరో అవాంతరాన్ని తరిమింది- ప్రతి సంఘటన - ప్రతి ఫలితం వొక ప్రమాదం - ప్రమాదాలనుండి జనించిన పరిణామం మానవ చరిత్ర" 77ఫిషర్‌గారి వుపోద్ఘాతం. "కొట్టుకు పోయే పడవ ఆది పు

---

72 నగుమోము గనలేని - త్యాగరాజు కృతిలో చరణం
73 ఆర్థిక శాస్త్రంలో_కొనుగోలు శక్తి క్రమంగా తగ్గడం
74 ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ - సంగీతవిద్వాంసుడు
75 చరిత్రకారుడు స్పెంగ్లర్ సిద్ధాంతం
76 ఫ్రీఫహల్‌మాన్

కథా నిలయం
శ్రీకాకుళం

షుడు టావో. ఇటు పోతుంది. అటు పోతుంది" టావోటి కింగ్. 78

ముప్ఫయినాలుగో అధ్యాయం,ఆడదో స్త్రీ నే నెందుకు లేవాలి! సమాన హక్కులు, ఆస్థిలో వాటా, ఇప్పుడు ఆస్తులకోసం అన్నదమ్ముల కొట్లాటలు, మరి రేపో! అక్కయ్యా ఆధ్వర్యం మెయిడ్ ఆఫ్ మెట్రియార్కీ 79 ఇన్నాళ్ళు ఆమె పెదవుల చిరునగవుకోసం వేచిన వేమన్న, ఈనాడు ఆమె మెళ్ళో పూసల సేరు లాంచి చర్మం వేడికి ఊడిపడితే, ఏరుకు అమ్ముకుతింటాడు ఇదే ఏరువాకా సాగాలోయ్ అంటే నాకేం చూడనట్లు నటిస్తాను అందరూ అంతే. భారత దేశంలో స్త్రీకి అంత గౌరవముంది.

గార్గి, భార్గవి, తైత్తిరేయ ఉపనిషత్తు బంగారినాయికా 80 వోర్ వెర్రివాడా — బ్రిహదారుణ్యకరా—నోరు తిరగదు ! సంస్కృత పాఠాలతో పళ్లూడగొట్టుకో - ఈశోపనిషత్తు - కథోప భవిష్యత్తు. త్వం, ఓం, తత్వమసి చేసెయ్యి బస్సు కదుల్తోందా- వొక్కడూ దిగడు అంతా ఎక్కేవారే - దిగేవారు లేరు, ఆ ముసలాడు చావగానే, ఎగడతారు డజనుమంది. ఆ వల్కనైజ్‌డు టీసెట్‌లోకి 81

77 హెచ్. ఎ. ఎల్. ఫిషర్. ఆంగ్ల చరిత్రకారుడు స్పెంగ్లర్ సిద్ధాంతాన్ని ఖండిస్తూ వ్రాసినది

78 చైనాదేశపు గేయంలో భాగం

79 సంసారానికి మూలం స్త్రీగనక, సంఘ సంక్షేమం స్త్రీల ఆధ్వర్యంపై ఆధారపడుతుంది—హిందూకోడ్ బిల్ ఫలితాల జోస్యం

80 ఉపనిషత్తు పేరు వక్రింపు

81 సీట్‌లోకి - టీసెట్ కింద ధ్వని కుదింపు (స్పూనరిజమ్)

జగమేలే- శమ్మింగుడి – ఇంటర్వ్యూ–లోపలిలీల దర్శనం లిబిడో - 82ఫ్రాయిడియన్ ట్రివుమా. "గిర్‌షిన్.బలే పసందయిన పిల్ల -ఆమె రిష్యన్ నేత్రం కింద పెద్దదిగా కనబడడానికి గేట్లున్నాయి. జుబ్బా తో లిగిస్తే, స్నేహపూర్వకమైన అమె స్థనాలమధ్య న్యూమోనియా మహదానందం వాగ్దానం వుంది." 83ఎలియట్ గారి అమరత్వపు గుసగుసలు. (Whispers of Immortality)గిరిషన్ రష్యన్ కన్య పిల్ల కన్యకి తల్లి 84శంకర్స్ సిక్లీ 85జరిపిన అంతర్జాతీయ బాలిక చిత్రకళ పోటీలో ప్రెసిడెంటుగారి రేడియం మెడలు అందుకుంది.

మరి నాకో ? చాలాకాలం నిరుద్యోగిగా వున్నందుకూ, అనేక ఇంటర్‌వ్యూలలో పాల్గొన్నందుకూ, హెవియం థోరియం 86 మెడలు మేడమ్ క్యూరియం 87తో పంచుకుంటాను. లేకపోతే ఇంటర్‌వ్యూట. "ఇంటీరియర్" అంటే లోపలి- వ్యూ అంటే దృశ్యం- నీ లోపల ఏముందో వాడు ఎలా చూస్తాడు ! నా ఆత్మ ఎక్కడుంది ? కాలర్, టై, కోటు; చొక్కా, బనియన్ నాగరికత నాకు తగిలించిన శృంఖ

---

82 లిబిడో–మనస్సులో అధోలోకం, రహస్యమైన ఆలోచనల మందిరాలు. ట్రిస్మా– మానసిక వ్యాధిమూలం
బాల్యంలో హింసకు గురైన మనస్సు,ఎదిగింతర్వాత ప్రవర్తనలోని వైక్లబ్యానికి కారణం అని ఫ్రాయిడ్ సిద్ధాంతం. సెక్స్ జీవితంపై యీ హింస ప్రాబల్యం ఎక్కువగా కనపడుతుంది.

83 సారస్వతానికి నోబెల్ బహుమానం పొందిన ప్రసిద్ధ అంగ్లకవి, విమర్శకుడు, టి. ఎస్. ఎలియట్ పద్యానికి అనువాదం.

లాలు వాటిని విప్పితే, కత్తిరమార్కు గుండె. 88 బంగారు కణికి ఉడిపి కాఫీ లంగ్ - ఆచ్ - హెచ్ - హోచ్ 89 ఆమె చీరకి తగిల్చిన బ్రూచ్. ఇటాలియన్ వేదాంతి. బెనిడిట్టో క్రోచె 90 లారెల్ హార్డీ హారల్ హోచ్ 91 షణ్ముగం ముక్కుపొడా, చంపావు. ఇంకా ప్రొబేషన్ పూర్తికాలేదు. మార్చి, సెప్టెంబరు, మార్చి. మైడియర్ మధు. షూటింగు మొన్ననే మొదలెట్టాము. జింకార్ బెట్ 92

ప్రారంభోత్సవము చేశాడు. కోమవాన్ కొండలు సప్తరంగుల చిత్రం. 93 టైమ్ ఎంతండి ? ఝుంగ్ ఝుంగ్ హమ్. 94 అలారం టైమ్‌పీస్. అల్లుడికి బరంపురం ట్రాన్స్‌ఫర్. ఒక్కమాట తెలియదు. ఎవడిగొడవ వాడిదే. పంచవర్ష ప్రణాళిక - పంచశీల. పంచరత్నాలు పంచపాండవులు-పంచామాత్రం నీరుకాయ పంచి - నే నెవర్ని ! ఎక్కడికెడుతున్నాను ! 'నీవు ఎవ్వరవో తెలుసుకో' అదే సర్వతత్వాల సారం - సారో 95

తెలిసింది నేను పలాస – ఇంటర్వ్యూకి వెడుతున్నా-సెక్రెటేరియట్‌లో దిగుతున్నా గోకింది ఆమె కాలు అయినా

---

84 పసివాడు ఎదిగిన మనిషికి తండ్రి - వర్డ్స్‌వర్త్ కవి నిర్వచనం స్త్రీకి అన్వయింపచేశాడన్నమాట.

85 శంకర్స్ వీక్లీ అనడం బదులు, అది చదివినవాళ్ళు 'సిక్లీగా' [నీరసంగా] మారతారని ధ్వనికాబోలు

86 లోహాలు, (అరుదు)

87 క్యూరీ - రేడియమ్ కనుగొన్నది

కాలు నా స్వంతమే... 96 నాపాతదే. ఊడిపోలేదు.పక్కన నుంచుంది పాపం సీటులేక ఈ పిల్ల కూర్చోమంటే పాపం!

ఆమె కాలూకు ఎవడయినా వుంటే చావతంతాడు ధైర్యంచేసింది, వాడ్ని తోసి కూర్చుంది.

లక్ష్మిబాయి 97 ఆఫ్ ది బస్.

లోటికూర 98 సబ్బువాసన ప్రక్కల నిలబడి. అళ త్తూరు సోదరుడు. 99 అబ్బా ఆపవయ్యా - క్షమించండి.

గాడిద అనిఅర్థంవచ్చే రెండుఅక్షరాల మాటకావాలి. క్రాసువర్డు ఫజిల్ కడుతున్నాను.

నేనే అవుతె ఆ మాట చివరిదే 100 క్రాసువర్డు సంభావణ. హల్లో మంచి చెడ్డలలో మంచిది సాయంత్రా నికి వ్యతిరేకం. గుడ్ మార్నింగ్, సైన్సు కనుక్కొన్నవారి అధునిక వింత. వెడతాకి వ్యతిరేకం, 'సినిమాకి వస్తారా!' అలాగే క్రాసువర్డు ప్రేమ, ఓనా. నాలుగు పెదవులు కలిస్తే

---

88 సిజర్ సిగరెట్

89 తుమ్ములు—లయకోసం అర్థంలేని ధ్వనులు

90 క్రోచీ—ఇటాలియన్ తత్వజ్ఞుడు

91 హాల్‌రోచ్ కంపెనీలో లారెల్ హార్డీలు [హాస్యనటులు] పని చేస్తున్నారు.

92 ఫిలిం షూటింగ్

"షూటింగ్" అంటే వేటాడటం అనే అర్థంకూడా వుంది. జిమ్ కార్బెట్, ప్రసిద్ధ పులి వేటగాడు

93 సూర్యరశ్మిలో ఏడురంగులుంటాయి

94 బింషామ్—కంపెనీవారి అలారమ్ గడియారం

95 సారో—విచారం 'సారం'గా మార్చబడింది

సింహాసనముమీద కూర్చున్న ఒక స్త్రీ, 'అహం' నీ -అను రాగానికి మరో పేరులెండి-ంచు 101 చున్నావా. ఇవి మర్చిపోవాలి. రెండు చేతులూ బిగించి కూర్చోవాలి. గుప్పిడి విప్పితే ఏమీ లేదు. హరిశ్చంద్రుడు అన్నట్లు అంతే జీవితం. తమిళ సోదరుడు కదిలాడు నే నేమి చేసేదిరా నా రామ.

ఇదిగో నా పర్సు 'ఏమండోయి సత్యనారాయణగారు ఎప్పుడు రావటం' 'ఏం ఇలా వచ్చారు, ?' ఆయన కనుబొమ్మలు చిట్లిస్తున్నాడు. 'తమ రెవరు ?' 'అప్పుడే మర్చిపోయారు ?' 'నేను ఏకలవ్యుణ్ని. లోహిదాసుణ్ని మీ దగ్గర చదువుకున్నాను.' 'ఓరి శుక్రాచారి నీవటోయ్ ! సినిమాలో మనకో చిన్న వేషం వుందిలే. పక్కరోలు-' 'ఆఖరికి మీరు ఇందులో 'దిగారు ?' 'అంటే నీ అభిప్రాయం ?' చండాలపు వాసన 'బొంబాయి అందమయిన పట్నాలలో ఒకటి –

విశాలమయిన రోడ్లు, అందమయిన భవనాలు.

---

96 ఎవరికాలో గోకేదు

97 ఝాన్సీ లక్ష్మిబాయ్

98 కూటికూర సబ్బు

99 ఆలత్తూర్ సోదరుల పాటకచ్చేరి రేడియోలో వినబడుతోంది. ప్రక్కల నిలబడి–కృతి.

100 గాడిద అని అర్థంవొచ్చే రెండక్షరాలమాట 'నేనే'

101 "అహం"ని ప్రేమించు—లో 'ప్రేమ' అనేమాట "అనురాగం"గా పైవాక్యంలో వుండిపోవడంవల్ల 'ంచు' మాత్రం మిగిలింది నన్ను ప్రేమించుచున్నావా? అని తాత్పర్యం.

ఒక్కొక్క భవనంలో ఒక చిన్న పట్నంలో వున్నంత ప్రజ. మధ్య చీరల తెరలు కట్టుకొని, తెర వెనకాల ఆకులుంబాల భాగవతాలు 102 అందమయిన పార్కులు జూహూబీచ్ బ్రైటన్ని మరిపిస్తుంది అంటాడు హాక్సలే, 103 హాక్స్‌లేకి ఏమి తెలుసు! మిస్ పరిమళ చంద్రసర్కారుతో డయిమ్‌లర్ 104 లో బీచ్ వొడ్డు షికారు వెళ్ళి ఎన్ని అయినా వ్రాయవచ్చు.

ఈ కండక్టరు వుద్యోగం చెయ్యమంటే బాగుండును.

టర్! ఆగింది బస్సు—అబ్బ కాలుతో క్కావయ్యా! ఆ జడ ఆ కాళ్ళు ఎవ్వరివో! చేతులు, బుజాలు, వెన్నులు, తలలు, టోపీలు ఈవెనింగ్ ఇన్ ప్యారిస్, 105 కోటి, ఫాంపియా, చచ్చిన చేపవాసనలు. నలిగాను.

ములిగాను. చచ్చాను

అమ్మ బయటపడ్డాను. టిక్కెట్టు టిక్కెట్టు నేను శవాన్ని పరలోకానికే టిక్కెట్టు.

"జేబులో చేయిపెట్టి లాగు కడ్డీ వదిలితే కూలుతాను చిక్కిపోయిన సెకండ్ హేండ్ సిగరెట్టు కళేబరం.

---

102 బొంబాయి పట్నంలో ఇల్లు యిబ్బంది. వొక్కగదిలో రెండు మూడు కాపరాలవారి అవస్థలు.

103 ఆల్డస్ హక్స్‌లే - రచయిత. "జెస్టింగ్ పైలేట్" అనే యాత్రి గ్రంథంలోవది.

104 డైమ్లర్ - మోటారుకారు పేరు

105 పరిమళాల పేర్లు

"ఏయ్ జేబులో చెయ్యితీ" ఎక్స్‌క్యూజ్ మి ! నా జేబు అనుకున్నా. "వుండవయ్యా ఇస్తాను చిల్లర" పదమూడు వయాపైసలు సెకటేరియట్‌లో అపు. ఆ కుర్రాడు నీళ్లు చేస్తున్నాడు. ఓరి సిండ్రి ఫ్యాక్టరీ !

అ హ, హా, నవ్వులు ఈలలు బయటికి ఊడిపడిన భావపరంరలు మృత రోదనలు -

'నీవు పరీక్షు ప్యాసై రెండేళ్ళయింది. ఈ రెండేళ్లు ఏంచేస్తున్నావు ! "ఎప్పుడు పొట్టకోసరం ఏదో చేస్తువుండడము జంతువుల లక్షణం — పొట్టనిండిన తర్వాత ఏమీ చేయకుండావుంటేనే మానవుడి ఔన్నత్యం బయటపడుతుంది" జె. బి. యస్. హాల్డెన్. వర్జీనియా వుల్ఫ విషం త్రాగి చచ్చింది 106 'సంఘాన్ని వుద్ధరిస్తూన్నా సార్ 'ఏ విధంగా !' నేను ఊరికే కూచ్చుండటంవల్ల నేను చేయగల పని మరొకడు చేసి బాగుపడుతున్నాడు. అది నా త్యాగం. ఇలాంటి వంటె దొరకి కోపం రావచ్చు "ప్రేమిస్తున్నా సార్" అమ్మో ! తక్షణం గెటవుట్ అంటాడు. కాని అది నిజం - నిజం చెబితే ఎవడికీ నచ్చనూ నచ్చదు. నమ్మనూ నమ్మడు-

'ఓ స్త్రీకోసం మహా తంటాలు పడుతున్నా సార్'— యువ్వనం అనుభవించవలసిన సమయంలో యువకుణ్ణి విద్య పేరు చప్పి నాలుగుగోడలమధ్యా బంధించి వాడిసంతోషానికి

---

106 వర్జీనియా వూల్ఫ్. - నవలా రచయిత్రి. ఆత్మహత్య చేసుకుంది.

సంబంధంలేని పుస్తకానికి కట్టేసి - వాడు తీరాకృతార్థుడైన తరువాత వాడికి నిరుద్యోగని నామకరణంచేసి హింసించడం విషాదకరమైన విషయం - నాకు ఉద్యోగం లేకుండా చెయ్యడం సంఘం లోపం.

ఆ సంఘ నిర్మాతలలో మీరొకరు.

నాకు ఉద్యోగం లేదు. దైవభక్తి లేదు. మతంలేదు. ఎస్, వి. వి 107 అన్నట్లు దరఖాస్తుతో జ దెంకూడ పంపుతున్నాను. నీతి నియమాలు లేవు. ప్రేమలేదు పెళ్ళిలేదు. నా స్థితికి కారణం మీరు. మిమ్మల్ని ఈ చేతకాని ఉద్యోగానికి రాజీనామా యిమ్మంటా." భలే లాజిక్. బ్రాడ్లెహాడలి చస్తాడు 108 ఇందులో వొక్క విషయం వాడి ముందు మాట్లాడగలనా ?

అమ్మ బస్సు ఖాళీ అయింది. కాని సిగరెట్ తాగటానికి వీలులేదు. సిగరెట్ వీలులేదు. 109 వెర్మూత్ వీలులేదు. డ్రైమార్టినీ వీలులేదు. తెల్లగుర్రం స్కాచ్ విస్కీ అసలే వీల్లేదు రెండో పెళ్లాం పనికిరాదు. అన్నీ నిషేధాలు. వాక్ స్వాతంత్ర్యము కోసము మిల్టన్ ఎరియోపెజిటికా వ్రాశాడు. 110 రెండో పెళ్లాంకోసం డైవోర్సు గురించి వ్రాశాడు. వస్తూంది వస్తూంది ఢాకినీవారి 'అమ్మలప్పలు'

---

107 తమిళహాస్య రచయిత యస్. వి. వి. ఒక ఆంగ్ల వ్యాసంలో అట్లా వ్రాశాడు.

108 ఎఫ్. హెచ్. బ్రాడ్లే-తత్వజ్ఞుడు. తర్కశాస్త్రి పండితుడు.

109 పానీయం (వైన్) పేర్లు

పాలీమార్ బీడీ కాలుస్తూ కండక్టర్ దిగాడు. మా అవలోకితేశ్వరుడు ఉత్తమ కళా సౌందర్యరాశి.

మా అజంతా ఔన్నత్యం ఆఖరి మాట. పాలీమార్ బీడి క్యాలండర్ బొమ్మయి అవతరించాడు.

ఒహో కొత్త పిట్ట చక్కా వస్తూంది. ఈ ఆలోచనలు మహాపాపం— కాని పాపి కాని వాడెవరు ? "నకర్ద - గుణేదర్జః కీస్థబెగో అంకిస్ కేగుణా నకర్దుచంద్ జీస్థుబెగో. 111 ఎక్కడ కెడుతుందో "మీ పేరు" "మీ వయస్సు" 1857 మే 10, శక జేష్ఠ చిత్రవిశాఖ 112 ఈ పది చపాతీలు తీసుకెళ్లు 113 కర్మాన్‌సింగు " తాంతియాతోపేకి 114 తెల్ల

110 భార్యనుండి ఎడబాటు సమర్థిస్తూ విడాకుల ఆవశ్యకతని గూర్చి గ్రంథం వ్రాశాడు మిల్టన్ కవి. పార్లమెంటువారు ప్రచురించే అనుమతి యివ్వలేదు. వాక్ స్వాతంత్ర్యం ఆవశ్యకతను గూర్చి 'ఎరియో పేజెటికా' అనే గ్రంథంలో వ్రాశాడు

111 ఒమార్ ఖయ్యామ్ రుబాయత్

112 కొత్త పంచాంగం తిథిస్థి

113 సిపాయిల తిరుగుబాటు, 1 57 మే 10 న ప్రారంభమైంది. ఆ రోజుల్లోనే, సైనికులు, యితరులు కూడ చపాతీలు పంచిపెట్టేవారట—నాలుగు చపాతీలు వాకరిచేతులో పెట్టి, ఫలానా వారికిమ్మని పంపేవారుట—తిరుగుబాటుకి సిద్ధంకండని సంజ్ఞచెయ్యడం అని కొందరి భావం. పది చపాతీలైన, పదవ తేదీనని. చపాతీల లోపల ఏదో చీటి వుంటుందని, మరికొందరు. తిరుగుబాటుకీ చపాతీలకి సంబంధం లేదనీ, అల్లా పంచిపెట్టడం అప్పుడప్పుడు జరుగుతూ వుండేదని ఆర్. సి. మజుమ్‌దారు వ్రాస్తాడు.

చెపాతీ లిప్తం. ఆమెలో "ఎవియన్ లే" తాలూకు యవ్వనం
ప్లస్ మెరిలిన్ మన్రో 115 మాజిక్ అది గుల్లారాంపాప్‌లో
జార్జెట్. పల్చగా నల్లగా శరీరంలో గీతలు గంతలు, వంకరలు
మెలికలు, యిప్‌స్టీన్ నగ్న సత్యం 116 లా, హెన్రీమూర్
117 వృద్ధ కన్యలా అన్నీ కన్పిస్తున్నాయి.

118 [జె స్యూయిస్ రోం లీరాయ్ దూన్ పేస్.
ప్లూవియోరఛే' మైస్, యింపుయ్యాయిసాన్, జ్యూనే, మెట్
పూర్టాంట్ టాక్రివియో క్విడి సేన్ పిశెట్టువార్సు మి పిసా
న్టలే కూర్ బెగుస్. సేముయ్యావిల వెక్ సేచీయున్సు పాం మె వెక్టు
డాత్రేబీకున్]

ఫ్రెంచి భాషలో నే నాలోచిస్తే మరేం పాపంలేదు,
వాడి మీద పగ తీర్చుకోవాలంటె వొకటే మార్గం. వాడి
ముందు విషం తాగి చావటం

వాడే చంపాడని వాడి నరస్టుచేస్తారు. పోలీసు కేసు
మార్జెరీ అలింగ్ 119హామ్ మొగుడు భూమి త్రవ్వి ప్రాచీన

---

114 తాంతియాతోపే—1857 స్వాతంత్ర్య సమరంలో ప్రముఖపాత్ర వహించిన వారిలో వొకడు

115 ఫిలింతార

116 ఇప్‌స్టీన్—శిల్పి. 'రాత్రి' అనేది ప్రసిద్ధశిల్పం

117 హెన్రీమూర్—శిల్పి. ఈయన స్త్రీ శిల్పాంలో అన్నీకంతలే

118 ఛార్లెస్ బాడిలేర్ - ఫ్రెన్చి దేశపు 'కపి' అనే కావ్యంలో వొకభాగం. అర్థం=వర్షసామ్రాజ్యానికి చక్రవర్తిలాంటి వాడిని నేను—ధనంవుంది కాని సత్తువలేదు; యువకుణ్ణి కాని వార్ధక్యం సంక్రమించింది. పాఠాలు చెప్పే గురువుల్ని కాదని, కుక్కపిల్లలతో ఆడుకుంటాను.

నాగరికతను బయటపెడుతూంటె ఈమె ఖూనీ చేసి పారేస్తూ వుంటుంది. ఎవడు చంపాడో చివరికి కాని తెలియదు. ఇనప కడ్డీలు - జైలు - బీదవాడిని ఆకలి దాహం బంధిస్తాయి. ధనికుడ్ని వివిధ స్త్రీల హస్తాలు. అన్నీ కడ్డీలు. ఆ నాజూకు ఆ అమాయకత్వం యెక్కడా చూడలేం గాలిపటంలా కొట్టుకుపోయి మేఘాలు ఢీకొన్న వెలుగులో మాయమై విప్పారుకున్న చంచలమైన చూపులు మకుని బాణనుండి దూకులు. భవభూతి గుండెలు కొట్టుకుంటాడు. దంతపు సీసా లాంటి కంఠం - రవికెకోణంగా మడతపడ్డచోట తళతళ — పదునయిన మొనమెరుపు.లారెన్సు 120 జుట్టు పీక్కుంటాడు. మానవుడి బుద్ధికి లొంగని ఆ పికాసో 121 పెదవులు ఉష్యన్ విప్లవంతో వణికిపోతాయి

క్లైవ్ బెల్ 122 కేదార రాగంలో యేడవాలి పెడ్లాం ఒకటి తగులడింది గాని లేకపోతే ఆ వ్యక్తిని హెమింగువే 123 సముద్రంలో ముసలాడిలా 124 పారలెల్ దాటి హిమాలయా పర్వత ప్రాంతాలకి లేవదీసుకుపోదును.

---

119 మార్జెరి అలింగామ్—అపరాధ పరిశోధక నవలా రచయిత్రి. భూమి త్రివ్వి ప్రాచీన నాగరికతని బయట పెడుతూన్నది ఆమె. భర్తకాదు—అగాతాక్రిస్టీ భర్త.

120 లారెన్సు-ఆంగ్ల నవలా రచయిత ఆంతరంగికమైన 'సెక్సు'అనుభూతులను అతి శక్తివంతమైన శైలిలో చర్చిస్తాడు

121 పికాసో—ఆధునిక చిత్రకారుడు లావణ్యాన్ని వికృతంగా చిత్రిస్తే గాని, చూసేవారిని ఆకర్షించ దంటాడు.

122 క్లైవ్‌బెల్-'నాగరికత' అనే గ్రంధం వ్రాశాడు.

పెండ్లామున్న వాడికి పరస్త్రీ అంటె ఎందుకంత భయం సిగ్గు. చేతకానితనం మర్యాద ! ఏ స్త్రీని చూసినా మొదటవచ్చే ఆలోచనఇది— ఈమె ఏదొ రాబ్రాభిగ్ర్యేడిహస్తాలలో నలిగి హతమౌతుందా - అని వాళ్ళ పెదాలకిపట్టిన తుప్పును రాసి ఉక్కు కడ్డీల క్రిందమార్చి ఎండిపోయిన ఎముకముక్క క్రింద చేస్తారు. ఆ గుండని ఎముకలను అర్జించటము ఈ ఎముక ముక్కలను ఏరుకొని చప్పరించడానికి యివే ఆలోచ నలు. ఫ్రాయిడ్ ఎలా కనుక్కున్నాడో ! అన్యకాంతలు తల్లులు, అని ముఖారి రాగంలో నాలుగున్నరలో ఏడ్చిన నటుడు 125 దొంగ, వన్నుమోరు కొట్టిన పోలీసులు దగ్గులు 126

ఈమెని ఇంటర్వ్యూకి పంపిస్తే- ఆ తరంగికాన్ని కళ్ళతో గర్జిస్తాడు ఉద్యోగానికి—సూయజ్ మస్య -పై రాజీనామా ఇచ్చి ఈమెకి చాకిరి -

నైలు రాణి, క్లియో పాత్ర ముక్కు మరింత పొడుగు అయివుంటె ప్రపంచ చరిత్ర మరోలా వుండేది 127

ఆ మెడికా మేన్యువల్ తీసింది. పంచీలో నుంచి పాయిజన్ గొట్టాలు తీసింది థర్మామీటరు గుండెల

---

123 హెమింగే—అమెరికా దేశపు నవలా రచయిత 'ది వోల్డ్‌మాన్ ఎండ్ ది సి - [వృద్ధుడు—సముద్రం] అనే నవల వ్రాశాడు.

124 కొరియా విభజనని సూచించే గుర్తు

125 సక్కుబాయి నాటకంలో పద్యం

126 పందొమ్మిదవ శతాబ్దంలో దారుణాలు చేసిన దుండగీడులు

కానించి వినే ధ్వని బైస్కోపు. 128 ఆ, తెలిసింది. మెడికల్ కాలేజిలో చదువుకొంటున్న కన్య రెండువేలు అద్దాన్ను ఇచ్చి సీటు, కానీ జాలి వేస్తుంది. ఏం బ్రతుకు.

ఆ సుకుమార 129 నందలాల్ బోస్ హస్తాలతో జెమినీరాయ్ కళ్ళ అద్దాలతో 130 ఆ కప్పుల్ని ఆ మాంస ముద్దని ఛ. ఛ— చాగాల్ 131 డోకు వస్తుంది

అదంతా చూసి తన జన్మంలో పిల్లల్ని కనదు. కాని త్రియుంగాళ్ళు 132 డార్విన్, లామార్క్, బఫూన్‌గాళ్లు - స్వంతం కాదు పాడి-

ప[illegible]ణామవాదం ఊరుకుంటుందా ? ఎక్కడున్నా ఏ ప[illegible] చేసినా ఏ విరారం చూపినా అన్నీ మాతృత్వం కోసమే 133-134 సం తాలులు-

నాయనా-అదిగో సెక్రిటరియట్. దివాని ఖాను,

---

127 క్లియోపాత్రిరాణిని గురించి 'పాస్కల్' అన్నది.

128 పైతో స్కోవ్

129 వంగ చిత్రికారుడు చాగల్

130 జైమినీరాయ్ చిత్రాలలో స్త్రీలకళ్ళు పెద్దవి

131 చిత్రికారుడు చాగల్

132 డార్విన్, లామార్క్, బఫ్ఫన్—జీవశాస్త్రజ్ఞులు,పరిణామవాదాన్ని నిర్వచించారు 'బఫ్ఫన్'ని బెర్నార్డుషా 'బఫూన్' అన్నాడు చలోక్తిగా

133 హెన్రిబర్గుసన్ ఫ్రెంచితత్వ శాస్త్రజ్ఞుడు అన్నది

134 మధ్యలో సంతాల్ స్త్రీలు జ్ఞప్తికొచ్చారు. సొంతంకాదు కిరాయి కోసం కాటోలు

దవాఖానా. కప్పుమీద బురుజుగడియారం డజనుముళ్లు. ఈ భూప్రపంచంలో ఎవడయినా దాన్ని చూసి టైముఎంతైందో చెప్తే రాకెట్లో చంద్రలోకానికి ఫ్రీరైడ్. మిస్ డీకల్ 135 రిస్టువాచీ చూసుకుంటుంది నల్లటి నైలాను స్ట్రాప్ గోల్డు వాచి. సామ్యుయెల్ గోల్డువిన్ చిత్రకథలు 136 భూకంపముతో ప్రారంభమై పరాకాష్ట నందుకొనేచిత్రం కావాలి-

మ్యాటర్ లింక్, రాసిన ఒక నాటకాన్ని సినిమా కోసం మూడు నెలలు కష్టపడి అనుసరించి వ్రాసి తెప్పించాడు. ఒక గంటలో అదంతా చదివి "ఓ నా దేవుడా ఇందులో కథానాయకుడు కందిరీగ 137 మెళ్ళో నల్లటి తాడు గొలుసు. నల్లటి బొచ్చుజోళ్లు "పాలిషు వేస్తాను మిస్" స్టడీ ఇన్ బ్లాక్ రాయ చౌధరిని 138 రప్పించి ఈమెను మోడల్గా నించోపెట్టి చీకటి అనే చిత్రం చెక్కమంటే బాగుండును.

---

135 మెడికో, మెడికల్ – కలిసి డీకల్‌గా కుప్తీకరణ

136 స్యాముఎల్ గోల్డ్‌విన్ – ఫిలిం దర్శకుడు. — అతని వింత భావాలూ భాషని గురించి ఎన్నో కథలు ప్రచారంలో కొచ్చాయి. వీటిని "గోల్‌వినిసమ్" అంటున్నారు.
చిత్రం భూకంపంతో ప్రారంభమైతే—క్లైమాక్స్ తరవాతరావడం అసంభవం.

137 ఇదొక కథ మాటర్ లింక్ - నోబెల్ బహుమానం పొందిన బెల్జియమ్ దేశపురచయిత. కీటకాలను గురించి వ్యాసాలు వ్రాశాడు. వాటిల్లో వొకటి కందిరీగనిగురించి.

138 వంగ చిత్రకారుడు, శిల్పి.

యేమిటో ఈ దుస్వప్నాలు. "పగాదుఃస్వప్నల్యం సువ" అన్నాడు గావేదుషి 139 అరెరరె, రే 'అరే భాయి' డ్రాం-డీం-ట్రూం-ఠంగ్-ఠింగ్ - క్లాంగు - గ్రిర్ - డచ్-చచ్చాడు.

హేండిల్ బారు ముక్కలయింది
మడ్‌గార్డు చక్రింలో ఇరుక్కుంది.
లాగండి-ఆస్పత్రిలోకి లాగండి. నెత్తురు.
వనవన త్రిత్తురు-పళ్ళూడాయి.

స్త్రీలకి మొగాళ్ళకంటే తక్కువ పళ్లు వుంటాయన్నాడు, అమాయకుడు అరిస్టాటిల్ 140 మళ్ళీ రెండుసార్లు పెళ్ళి చేసుకొన్నాడు పెళ్లాంనోరు తెరవమని, లెఖ్ఖ పెడితే తేలిపోను గా. ఈ విధంగా మూఢాచారాలు గుడ్డి నమ్మకాలు బయలు దేరాయి. 141

తప్పు, సైకిలువాడిదేనండి_కుడివైపుని వెడితే యేమవుతుంది. ఆ! బస్సువాడు హారను వెయ్యొద్దండి! వేశాడు. అన్ని బస్సులు ఒకే ధ్వనిగా.

ఎదురుగుండా వస్తున్న బస్సు దనుకుని దీనిక్రింద పడ్డాడు. పాపం యెవడో! నీ పేరు ! "వేలాయుధం" అంటే కత్తి అన్నమాట. 'నేను శాంతి నెలకొల్పటానికి ఈలోకానికి

---

139 వేదాలలో ఋషి - వేదుషి.
140 అరిస్టాటిల్ - గ్రీసు తత్వశాస్త్రజ్ఞుడు
141 బెర్ట్రాండ్ రసెల్ - 'సంఘంపై విజ్ఞానశాస్త్రం యొక్క ప్రభావం' అనే గ్రంథంలోనిది.

వచ్చాననుకోకండి శాంతి నివ్వటంకోసం రాలేదు. కత్తిని యివ్వడంకోసం వచ్చాను. 142 హింద్ సైకిల్ ధరెంతండి? యేయ్ కండక్టర్ నీ పేరు? నెంబరు చూసుకో. గెట్ యిన్ గెటిన్. క్లింగ్ క్లింగ్.

చిన్న గాయం.

హిందూస్తాన్ బ్యాంకులా చెక్కు 143 చెదర లేదు. సైకిలుమాత్రం ఆటమ్ క్రింద విడిపోయింది బస్సు పోనివ్వండి ఘుర్ బరాబర్.

హలో ల్డాన్!

మొనాకో 144 బిస్కట్లు. గ్రేస్ కిల్లీ వెడ్డింగ్ కేక్.

మిస్ కుడిలో దిగుతోంది.

మిడ్ వైఫరీ గ్రంథాన్ని బ్యాగ్‌లో ముడిచి హంసలా నడిచి బురదగుంటలోకి ఆస్పత్రిలోకి వెడుతోంది.

వేలాయుధం, వేలాయుధం! నాగరికత కోసం తన సైకిల్‌ను త్యాగం చేసాడు. నాగరికతంటే సౌందర్యంకోసం సాంకర్యాన్ని త్యాగంచెయ్యడం 145 ఏమిటి సౌందర్యం? సౌందర్యం తనఅందమైన నేత్రాలను వుంచుకోలేదు. 146 తారు,

---

142 ముత్తయ్య సువార్త —పదవ అధ్యాయంలోనిది

143 'చెక్కు' = డబ్బు

144 మొనాకో బిస్కట్ల కంపెనీ - మొనాకో దేశపు రాజు, గ్రేస్ కెల్లి, (కిల్లీకాదు] ఫిలింతారని వివాహమాడాడు.

145 కళా విమర్శకుడు— హెర్‌బర్ట్ రీడ్ అన్నది.

146 కీట్స్ కవి గేయం లోనిది.

క్లోరోఫారం, ఫినైల్, డిడిటి, సిగరెట్ పొగ, చెమటతో, కలిసిన మాక్సుఫాక్టరీ లిప్‌స్టిక్, పెట్రోల్, ఫాక్టరీనుసి, డ్రైనేజ్ రిపేర్ యివి మా సువాసనలు.

హోటల్ ప్రక్క పులిస్తరాకులకోసం నలుగురు యువకులు నాలుగు కుక్కలు కొట్లాడుకొని సేట్ జీ కారుక్రింద పడటం.

ఆపరేషన్ బల్లపై యింజక్షన్ సూదులు.

అమ్మో యింకెప్పుడూ చెయ్యను.

ఎండిన నాలుక.

కాలే నుదురు. పగిలిన పెదవి. జారిన బాడీ.

పొట్ట పెంచడం కోసం జుట్టు పోగొట్టుకొన్న బోడి బుర్రలు.

ప్రపంచంలో డాక్టర్లంతా సమావేశమై, ఊడిన జుట్టు రాదని తీర్మానించారు. ఇవి మా కళాపూరితమైన దృశ్యాలు. మిస్ మెడికో 147 మొహింజోదారోలో వంటి స్తంభం ముత్యాల మేడమీద మృదంగం మోతకి నాట్యం చేసింది.

హరప్పా పాలతొట్టిలో స్నానం చేసింది. ఎల్లోరాలో రాళ్ళకి పోతపోసి పవిత్రతతో పొంగి పోయింది. కాళిదాసుకి కలలో కనిపించింది. నేను మందుల షాపులో విషాలమ్ముతోంది.

---

147 మిస్ మెడికోను గతంలోకి తీసుకుపోయి, ఊహాగానం. హరప్పా, మొహెంజదారోలు—ప్రాచీన నాగరికతలు.

దంతం. మంచిగంధం, బంగారం, వజ్రవైడూర్యం, వెన్నెల, గులాబి, అన్నింటికి మించింది మా మెడికో ధర్మామీటర్.

మా మేనక మేకప్‌మాన్ సిద్ధ హస్తాలతో చంపలు మ్రోగించుకొంటోంది. మా రంభ రిబ్బన్‌షాప్‌లోకి రమ్మంటోంది. మా ఊర్వశి మరి చెప్పను. చెప్పకూడదు. చట్ట నిషేధం. నన్ను జైల్లో పెడతారు.

మా సీత రావణాసురుడు సీనయ్యతో లేచొచ్చి డైరక్టర్ సీతారామయ్యని పెళ్ళి చేసుకొంది. ముసిలాళ్ళ ముళ్ళపొద. యువకుల తడిసినకల, కవులు వ్రాయని మహాకావ్యం, నమూనాలేని ప్రపంచప్రణాళిక. 148 పకలాల్చి వ్యక్తి సౌందర్యం అని సిరాతో ఏడుస్తున్నాడు. మా సౌందర్యాన్ని హాలీవుడ్ దొంగిలించి అరణాలికి అమ్ముతోంది. మ్యాటనీకి సగం రేట్లు. అంతా భగ్నమైపోయింది, అతికిస్తాం 'అతికిస్తాం పగిలినముక్కలైనా మా కివ్వండి' అని సమాజసంస్కర్తలు. జిగురు బుడ్డికి పైసాలేదు. కుడతాం. కుడతాం. దారంలేదు. నారతేవయ్యా నిజంగా నీకు కావాల్సింది నారి.

ఆఫీసుకెళ్ళాలి. 149 బాస్ కూతురు బర్త్‌డే. చాక్లెట్ల పొట్లం యివ్వాలి. వోనాల్గు రూపాయిలు చేబదులిద్దు. పెద్ద వాడ్నయ్యాను. మూలుగుజబ్బు, చీకటి కళ్ళు, ఈగలు, దోమలు, బల్లులు. వాడిపెళ్ళాం నదురు 'దాని మొగుడు

---

148 భావకవని కాబోలు.

149 సంస్థలో పై అధికారి.

బుజాలు' యింజక్షన్, మృత్యువు, నిప్పు, మంత్రాలశాస్త్రి. ఇంత మహానుభావుడు లేడు బ్రతుకున్నన్నాళ్లు వాళ్ళ మొహం చూసినవాళ్లు లేరు.

ఇదిపాత చింతకాయ పచ్చడి 150 స్టేల్ యేల్ 151 జీవితం అంటే భయం. ఏక్షణాన్న పుద్భవించే ఉద్రేకానికి ఆ క్షణాన్న లొంగి సజీవుడు కమ్మంటావా సార్ర్తే 152 విట్ వేమన్ 153 లాగా జీవితాన్నుండి పారిపోతాను. బాబోయ్. భయం మిన్ మెడికో నల్లచీకటింగులో దాక్కుంటాను. ఏది కనపడదేం.

ఎక్కడుండి! ఎటుపోయితివో నారాధా 154 ఇంకెక్కడికి! వెళ్ళిడాక్టర్ మొదలియారు చుట్టకి అగ్గిపుల్ల ముట్టిస్తాను – పుల్లా అగ్గిపిల్ల 155 గిరీశం కాల్చి పారవేసిన చుట్ట

---

150 చచ్చినవాడి కళ్ళు చారెడేసి అన్నది పాతచింతకాయ పచ్చడి—

151 పాతబడిన పానీయం....అన్నాకూడా యిదే

152 జీన్‌పాల్ సార్త్రే — సారీత్రేకాదు. ఫ్రాంస్ దేశపు నవలా రచయిత. 'క్షణికమైన ఉద్రేకాలకి లొంగి ఆ క్షణాన సర్వేంద్రియాల నుండి జనించిన తృష్ణతో సజీవంగా బ్రతకాల'న్న 'ఎగ్జిస్టెన్షియలిస్ట్' వాదాన్ని ప్రచారంలోకి తెచ్చాడు.

153 విట్ వేమన్.

వాల్ట్ విట్‌మన్—వేమన—లాగే సంఘంలోంచి పారిపోయి ఏకాంత జీవితం సాగించాడు. రెండు పేర్ల కుదింపు.

154 గ్రామఫోన్ రికార్డ్, [రాధాకృష్ణ నాటకంలో]

155 "పిల్లా అగ్గిపుల్ల" అని వుండాలి.

ముక్కు. మైడియర్ హెలెన్ 156 యస్ డార్లింగ్ 157 రోమి యో. ఫోర్డు న్యూమోడల్‌లో సాయంత్రం మినర్వాకి మైడియర్.

రామస్వామి ఎపెండిక్స 158 ఎప్పుడుతీద్దాం. ఎల్లో రాక్ ఎలోవ్ అయింతర్వాత చలంగారి కారుణ్యం 159 లో నాయుడు బావ మిస్ వటీరావు 160 కాళ్ళుపడుతున్నాడు. క్లిక్, క్లిక్, కెమెరా ముందుకు నడువు. ముందు బుచ్చమ్మ సార్. సారి. వీరేశలింగాన్ని రమ్మనవోయి.

నా లిప్‌స్టిక్ ఏది?

సత్యభామ దగ్గరుంది.

క్రిర్, కిర్, ర్, ర్, గ్లిర్, గ్రిర్, ర్

హాల్డాన్,

బ్యాంకుదగ్గర ఆపు.

సర్, సర్, జల, జల, గలగల జలగలా వర్షంపడి నదిగా ప్రవహిస్తోంది. వేదాల్లో నదుల్ని బాగా వర్ణించారు. "అతిష్ఠన్తీనాం అనివేశనానాం"

ముక్కు తెఱచిన గాలి లోపలికి వచ్చి తీరును, తలుపు తెఱచిన వెలుగు లోపలికి ప్రవేశించుట తథ్యం.

---

156 గ్రీస్ పురాణగాధలలో సౌందర్య మూర్తి

157 రోమియో — షేక్సుపియర్ నాటకంలో నాయకుడు

158 శరీరంలో నిరుపయోగమైందని డాక్టర్లు భావించే వాక భాగం ఎపెండిక్స్‌ను ఆపరేషన్ వల్ల తీసేస్తారు.

159 చలంగారి కథ కాదు, కుటుంబరావుగారిది

160 దీక్షితులుగారి కథలలో నాయిక

"ఉఠా కేలో భుజా, కహే ప్రభు ఆజా" 161

ఆ సైకిలు పిల్లాడు,

ఆస్పత్రిలో చచ్చాడే!

"ప్రమాదో మచ్చునో పదం" అన్నాడు బుద్ధ భగవానుడు.

తలతిరుగుతోంది. వాడిరక్తంచూసి నా రక్తం ఎగిరి పడుతోంది. నా అస్థిపంజరం కదులుతోంది 'నా' ఏమిటి? నేనెవర్ని? ఎక్కడి కెళతాను?

"మత్కర్మ కృన్మత్పరమో మద్భక్తః సంగవర్జితః॥ నిర్వైరః సర్వ భూతేషు యః సమా మేతి పాండవ॥ 162 మినోవన్ 163 నాగరికతలోకి జారిపోతోంది మెదడు. నేను చైతన్య రాహిత్య విశ్వానికి చక్రివర్తిని.

నాగరికత మత్తుమందు మలిన రక్తం మధుపానం ఎముకలు నా ఆస్తి కళేబరాలు. నా ప్రియులు అధోలోకములో అమరత్వం.

* * *

హాల్డాను.

దిగండి, దిగండి ఎరుంగో ఎకుంగో సార్ ఎవ్వరయ్యా నువ్వు? లే బస్సు ఇక వెళ్ళదు. దిగుదిగు.

---

161 మరాటీ భక్తిగీతం

162 భగవద్గీతలో — గీతాసారంగా శంకరాచార్యులు వుదహరించినది.

163 ప్రాచీన నాగరికత

"నేనా !" హాహాహా "నేను, నేనేలే"
ఉఠో గెట్ డవున్ మిష్టరు.

పిచ్చోడ్రా. ఒకవేళ ఫిలిం షూటింగు ఏమో. నాడి చూడండి. సోడాకాయ నెత్తిన కొట్టండి. పోతులా వున్నాడు వీడి కేమి జబ్బు !

ఏయ్ ఎక్కడికి వెళతావు ?

"నాకు తెలియదు"

పిచ్చాడేరా, పిచ్చాసుపత్రికి లాగెయ్యండి. తలక్రిందికి కాళ్లు పైకి పెట్టి వేలాడదీయండి.

"నే నెవర్ని ! ఎక్కడి కెళ్ళుతున్నా !"

"నీవు పిచ్చాడివి, ఆస్పత్రి కెడుతున్నావు పాపం"

మీరు పిచ్చాళ్ళే. మీరు ఆస్పత్రిలోంచి బయటకు వస్తున్నారు. నేను వెడుతున్నాను"

హా, హా, హా, ఓ హోహో
"వీడిది వేదాంతం పిచ్చిరా"
నీ ఇల్లెక్కడ ! మాట్లాడడే.
నాలుగు మొట్టికాయలు వేయండి.
చ ఛా తప్పురా.
ఎక్కణ్ణుంచి వస్తున్నావు
నాగరికత నుంచి.

అహో, హో, ఓహో, హో
జేబులో టిక్కెట్టులాగి చూడవోయి
ఆఁ తెలిసిందిరా

పెట్రోలు బంకుదగ్గర ఎక్కాడు. తిరిగి మీా బస్సులో అక్కడికి
తీసుకుపోండి ఎరుగున్నవాడు ఎవ్వరైనా వుండొచ్చు

ఓ. కె.
సరిదా అప్పిడిదా సేయులాం-
గెట్ ఇన్ టిక్కెట్టుటిక్కెట్లు
క్లిన్ క్లిన్, బుర్రు బుర్రు, స్టార్టు
బ్యాంకు దగ్గర ఆపండి
సుభాష్ రోడ్ ఎక్కడట
నేతాజీ హోటలు ప్రక్కండి.
బాగాలేదు, ఫర్లాంగు క్యూ
సెక్రిటేరియట్ దగ్గర ఆపవయ్యా
వెళ్ళి గంటయింది
నెక్స్టు స్టాపులో దింపు
అయ్యవారు అరుస్తాడు
వర్షం తగ్గిందిరా, చెత్రమాడేస్తోంది
చుబుక్కు పయ్ డ్రైవరు కళ్లులేవు !
సడన్‌గా బ్రేకు వేస్తావు !

డెడిక్కులు కొట్టుకుంటున్నావు ! వచ్చేశే సండి పెట్రోలు బంకు

మరి ఈయనతో ఎవరైనా దిగుతారా ?

అరెరరె రే సైకిల్.

డ్రూం, క్రీం, డ్రాం, డబ్, బెల్లూడింది

మడ్ గార్డులో చిటికినవేలు పడిందియ్యా ర్యాష్ డ్రైవింగ్. వీడ్ని అరెస్టు చెయ్యాలి.

ముందు వాళ్ళమాట చూడండి. గాయం తగిలింది:

లేదు లేదు పళ్ళు పూడాయి. ఆస్పత్రికి తోసెయ్యండి.

ర్యాలి ధర ఎంతండీ ? గేరుకేసు, సీటు, చక్రాలు లేకుండా ముప్పైమూడు వేల నయాపైసాలు

ఏయి పోలీసు.

మీా రెవరండి !

నా పేరు సులోచన, మెడికల్ కాలేజిలో చదువుకొంటున్నాను

ఏయ్, నీ పేరు ?

అల్లాఉదీను

ఏయ్ కండక్టరు నీ పేరు ?

44 నలభైనాలుగు

మూడో ట్రిప్పు, బంక్ టు బ్యాంకు

రాసుకో భయమా

రాంగు సైడులో వచ్చాడు. అంతా దిగండయ్యా ఈ బసుని ఇంక వెళ్ళదు:

మేము దిగం. ముందు ఆయన్ని దింపండి. ఈయన్ని ఎవరయినా ఎరుగుదురా !

ఏం ! సులోచనగారు నవ్వుతున్నారు.

అవును, ఏం ?

ఈయన ఎవరో తెలియదు. మాట్లాడదు- దిగడు నా కాలేజీకి టైం అయింది,ఏమయ్యా దిగుతావా, ఎవరునువ్వు!

"నేనా !"

o o o o

మిస్ మెడికో వెళ్లింది

అమ్మ ఇప్పుడు తెలిసింది.

ఆమె కనుబొమ్మలు చిట్లించి టైం చూసుకొని వెడుతోంది. పలకరిస్తా ఏం !

"క్షమించండి మీకేసిచూస్తూ ఆ సైకిలు గుద్దుకున్న గొడవలో నే నెవర్నో మరిచిపోయాను, అప్పుడే మీరు బస్సులోంచి దిగిపోయారు కూడా. మళ్లా మరో సైకిలు గుద్దుకొని ఆ గొడవలో మిమ్మల్ని చూడగానే తెలివొచ్చింది. సెక్రటరియటులో దిగి ఇంటర్ వ్యూకి వెళ్లాల్సింది. గుడ్ బై.

అహా, హాహా, ఓహో,హూ

బూటు రిపేరున్నవాడు మళ్లా సిద్ధం. వాడి దుకాణం రోడ్డు లెవల్ కంటే తక్కువ లెవల్లో కట్టాలి. లేకపో తేఇంటర్ వ్యూట. ఆ గుండ్రని ఎముకలకలకోసం అరెరే, ఎంత పొరబాటు.

ఇంటర్‌వ్యూ రేపు. ఈ ఊళ్ళో నే నెవర్నీ మర్చిపోకుండా ఎప్పుడూ జ్ఞప్తికి తెచ్చుకుంటూ వుండాలి. మనసుని అటూ ఇటూ పరుగెత్తనీయకూడదు. ఏం చేయను ! వేగం మన నాగరికతకు వెన్నెముక. సర్వగోళాలు వేగంగా కదలి పోతున్నాయి. నది తన గర్భంలో గుంట లుండుట సహించ లేదు. గుంటలు నింపుటకు అది పరుగెడుతూ వస్తుంది. ఈ సృష్టిఅనెడి నది వేగముచే పరిశుద్ధమగుచున్నది. నన్ను నేను మరచిపోయి వేగంగా కదలి జీవాత్మలో కలవనా

అని జ్ఞాపకముంచుకొని ఇక్కడే వుండి కుళ్ళనా !

"నదీ వేగేన శుద్యతి"

"ఓం తత్సత్"

ఇంటి కప్పుమీద కోలర్ కోతి నే నంత చిన్నప్పుడే ఎందుకు పెండ్లి చేసుకోవాలి ! ఈమెను కలుసుకుంటానని కలగన్నానా ! అసలు పెళ్ళి చేసుకోకూడదు. టాల్‌స్టాయ్ 164 ఏం సుఖ 165 పడ్డాడు ! శభాష్ ! రెడ్డిమామయ్యా! ఘనకార్యం చెయ్యదల్చుకున్నవాడు పెళ్ళి చేసుకోకూడదు. పిల్లల్ని కనడమే ఘనకార్యమయితే పా సంతానం 166పుడతారు. నేను విమానం ఎక్కను. రేపునడచి వెడతాను.గాంధి

164 వినోబాభావే గీతా ప్రవచనములనుండి

165 కోహ్లర్—అనే జంతుశాస్త్రజ్ఞుడు 'చింపాంజీ' [కోతుల] పరిశోధనలు చేశాడు.

166 రష్యన్ నవలా రచయిత - టాల్‌స్టాయ్‌ని వార్థక్యంలో భార్య బాధలు పెట్టింది.

ఫస్టుక్లాసులో వెళ్ళేంటె స్వరాజ్యం వచ్చేదికాదు. దేము డిచ్చిన కాళ్లు- తెలివికీ, వేతనాలకీ సంబంధంలేదు. ఆకలితో మంచివాడుగా వుండటం మెరుగు. 167 అదిగో ఇల్లు… … అద్దికున్న స్వర్గం. అరవింద దర్శనం సమాప్తం.

---

167 శభాష్ -సుభాస్ చంద్రబోసు. రెడ్డి—కట్టమంచి రామలింగారెడ్డి మామయ్య-సామర్ సెట్‌మామ్, (ఆంగ్ల నవలా రచయిత) ఈ ముగ్గురూ వివాహం చేసుకోలేదు.

168 షాకి సంతానం లేరు.

169 అరవిందుడు.

స్వర్గానికి—లయ—ఏదో తత్వం అంటవర్చుకుని సమాధానపడాలని—అద్దికొంపకి, అరవిందునికీ సంబంధం కనబడదు.